శ్రీమతే నారాయణాయ నమః

జై శ్రీమన్నారాయణ !

శ్రీమతే రామానుజాయ నమః





పూజ్యులు, పరమహంస పరివ్రాజకులు

**శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి**

ప్రత్యక్షపర్యవేక్షణలో

# శ్రీరామ పాదుకా పట్టాభిషేక మహోత్సవ శుభాహ్వానము



28-4-2016 గురువారం ఉదయం 7 గం.ల నుండి **శోభాయాత్ర**

ఉదయం 10గం.ల నుండి **ధార్మిక సదస్సు, శ్రీరామపాదుకలకు క్షీరాభిషేకం**

వేదిక : జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం, కొత్త బస్‌స్టాండ్ దగ్గర, హన్మకొండ, వరంగల్

జై శ్రీమన్నారాయణ !

ప్రియభగవత్ బంధువులారా !

లోక రక్షణ కోసం భగవంతుడు పూర్వం ఎన్నో అవతారాలు ధరించాడు. ఈ యుగంలో పరమాత్మ "బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి" అన్నట్లుగా తమ వంటి వారిని భగవత్తాదాత్మ్యం చెందిన మహాజ్ఞానులను అవతరింప చేసినాడు. అటువంటి భగవనుభవనిష్ఠులైన ఆచార్యులు మనలో ఒకరై, మనతో తిరిగి, దయతో మన మనస్సులో పేరుకున్న మాలిన్యాలను కడిగే ప్రయత్నం చేస్తారు. దానికై వారు ఎన్నెన్నో విధానాలను అవలంబించి జిజ్ఞాసను పుట్టించి, మనకు శ్రద్ధ కలిగించి, మనలో విశ్వాసం నింపి, సత్కార్యాలను విరివిగా చేసే ఉత్సాహాన్ని కలిగిస్తారు. అటువంటి కరుణాసముద్రులే మన శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి వారు. ఈ శతాబ్దాన్నంతటిని తమ దివ్యగుణాలతో అత్యుత్తమ క్రియాశీలతతో ప్రభావితం చేస్తున్న గొప్ప తత్త్వ ద్రష్ట, భారత దేశంలోనే కాక ప్రపంచ దేశాలలో వివిధ వర్గాలను ఒకే ఛత్రం క్రిందకు తెచ్చి సమసమాజానికి దారి చూపిస్తున్న సమతావాది.

మన భాగ్య విశేషం వల్ల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో, గురువారం, ఏప్రిల్ 28వ తేది 2016న వరంగల్ నగరంలో **శ్రీరామపాదుకా పట్టాభిషేకం** జరుపుకుంటున్నాము.

ఈ లోకంలో భూమిపై కొండలున్నంత వరకు, కొండలపై జాలు వారే నదులున్నంత వరకు శ్రీరామాయణం నిలిచి ఉంటుంది. శ్రీరామచంద్రుడు పరిపూర్ణ మానవత్వాన్ని మనకు అందించిన ఆదర్శ పురుషుడు. జాతి, మత, కుల, వర్గ భేదం లేకుండా అందరినీ ఆయన ప్రేమించాడు, అందరూ ఆయనను ప్రేమించారు. అందుకే 'రామరాజ్యం' కోసం అన్ని కాలాలలోనూ ప్రజలు అర్రులు జాచారు.

ఆ రాముని భక్తుడైన భరతుడు అడవికి వెళ్ళి అన్నను అయోధ్యకు రమ్మనమని ప్రాధేయపడ్డాడు. సత్యవ్రతుడైన రాముడు, తమ్ముని కోరికను తిరస్కరించాడు. దానితో భరతుడు 'శ్రీరాముని పాదుకల' ను ఆశ్రయించి రామరాజ్యాన్ని సేవించాడు. 14 ఏళ్ళు గడిచాక, అయోధ్యకు వచ్చిన అన్నతో, శ్రీరామా! నీ పాదుకా ప్రభావం వల్ల రాజ్య సంపదలు పదింతలయ్యాయ"ని చెప్పాడు.

"శ్రీరామ పాదుకారాధన" వల్ల కలిగిన వైభవాన్ని రామానుజుడైన భరతుడు ఆనాడు లోకానికి చాటాడు.

"శ్రీరాముని పాదుకల మహిమ" ను ఎందరో భక్తులు వేనోళ్ళ కొనియాడారు.

## శ్రీరామపాదుకలు

అహల్య పాపాలను తొలగించి పావనమొనర్చాయి !

ప్రపంచానికే సమతారాజ్యాన్ని అనుగ్రహించాయి!

శరణువేడిన విభీషణుడిని రారాజును చేసాయి !

భరతుని తాపాన్ని పోగొట్టి ధర్మకర్తగా నిలిపాయి !

సుగ్రీవుని భయాన్ని తీర్చి, సుఖసంపదలిచ్చాయి !

ఋషులకు శాంతిని పెంచాయి! పక్షికి మోక్షాన్నిచ్చాయి!

సమస్త దోషాలను తొలగించి, అందరికి, శాంతి శ్రేయస్సులను ప్రసాదించే "శ్రీరామ పాదుకల"ను మనసారా కొలుద్దాం! శిరసా ధరిద్దాం ! సర్వసంపదలను, ఆనందాన్ని పొందుదాం. అందరమూ కలిసి 'శ్రీరామ పాదుకా పట్టాభిషేకం' జరుపుకొందాం!

**రండి ! కదలిరండి !**

ఆ శ్రీరాముని ప్రేమ సందేశాన్ని వాడవాడలా వెదజల్లిన శ్రీరామానుజాచార్యులు అవతరించి వెయ్యేళ్ళు కానున్న సందర్భంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారు మనకు అనుగ్రహించిన 'శ్రీరామ పాదుకా పట్టాభిషేకం' మహోత్సవంలో ఉత్సాహంగా మనమందరం పాల్గొని శ్రీరాముని కృపను, ఆచార్య మంగళాశాసనములను పొందుదాం.

## కార్యక్రమ వివరాలు

ఏప్రిల్ గురువారం తేది 28-4-2016న ఉదయం 7గం.లకు **శోభాయాత్ర**

హన్మకొండ పబ్లిక్ గార్డెన్ నుండి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వరకు

ఉదయం 10గం.నుండి **ధార్మిక సదస్సు, శ్రీరామపాదుకా పట్టాభిషేకం,**

**శ్రీశ్రీశ్రీ జీయర్ స్వామి వారి అనుగ్రహ భాషణం**

కైంకర్య వివరాలు : ఒక రోజు యాజమాన్యం-10,000

స్థలము: జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం, కొత్త బస్‌స్టాండ్ దగ్గర, హన్మకొండ, వరంగల్

సూచన: శోభాయాత్రలో శ్రీరామపాదుకలను వెంట తెచ్చుకోవాలి.

**శ్రీరామ పాదుకలను ఆరాధించి తరిద్దాం**


ఇతర వివరాలకు : 9849277389, 9849449476, 9848154449, 9948749999, 9849570399, 9246896446, 9704112989, 9949195956

జై శ్రీమన్నారాయణ

**వికాస తరంగిణి**

హన్మకొండ - వరంగల్